క్లుప్తంగా

పారిశుద్ధ్య కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించాలి



కార్మికులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో ఐ.వి.రమణ

సోంపేట: పారిశుద్ధ కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించాలని డీఎల్‌పీవో ఐ.వి.రమణ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో శనివారం మాట్లాడారు. ముందస్తు నోటీసులు లేకుండా విధులకు గైర్హాజరు కావడం సమంజసం కాదన్నారు. సమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తామని, విధుల్లో చేరాలని సూచించారు. అనంతరం పంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఈవో వరప్రసాద్, ఉప సర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు సభ్యులు తోట ఢిల్లీరావు, చింతల భీమారావు పాల్గొన్నారు.

రైతుల నిరసన



నిరసనలో బీల రైతులు

కంచిలి: కుత్తుం గ్రామ పరిధిలోని బీలలో పూడికతీతను ఎన్‌సీసీ కంపెనీవారు అడ్డుకోవడాన్ని స్థానిక రైతులు తప్పుపట్టారు. ఈ మేరకు గ్రామంలో శనివారం సమావేశం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. పూర్వం నుంచి ఇక్కడి బీల ప్రాంత నేలలో పూడికతీత చేపడుతూ వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నామని, అలాంటిది ఈ ఏడాది పూడికతీత చేపడుతున్న రైతులను అడ్డుకోవడం ఎన్‌సీసీ కంపెనీ వారికి తగదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై కంపెనీ వారు పునరాలోచించి పూడిక తీతకు అవకాశం ఇవ్వాలని ఎంపీటీసీ మాజీ సభ్యుడు కీలు సత్యన్నారాయణ, సనపల కామేశ్వరరావు, రైతులు కోరారు.

జగనన్న కాలనీ పరిశీలన

కోటబొమ్మాళి: జర్జంగి సచివాలయం పరిధిలోని జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు అన్నారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా మండలస్థాయి అధికారులతో కలిసి కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ లబ్ధిదారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, సర్పంచ్ ఎ.సుశీల, ఎంపీటీసీ సభ్యురాలు అన్నెల తులసీబాయి, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, మండల జేఈ లతాశ్రీ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కావ్యశ్రీ పాల్గొన్నారు.

108 వాహనానికి షెల్టర్ మంజూరు చేయండి

నందిగాం: ఆపద వేళ ఆదుకుంటున్న 108 వాహనానికి, సిబ్బంది ఉండేందుకు షెల్టర్ మంజూరు చేయాలని సంబంధిత అధికారులు, సిబ్బంది కోరారు. ఈ మేరకు నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తిని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 108 డీఎం నజీర్‌హుస్సేన్, పోతు బి.హరిప్రసాద్ మాట్లాడుతూ.. వాహనం ఉంచేందుకు, సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా భవనం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

గోవిందపురంలో భూసర్వే ప్రారంభం

వజ్రపుకొత్తూరు: జగనన్న శాశ్వత భూ హక్కు– భూ రక్ష పథకంలో భాగంగా శనివారం గోవిందపురంలో డ్రోన్ సర్వేను చేపట్టారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు డ్రోన్ ఎగురవేసి సర్వేను ప్రారంభించారు. గోవిందపురం, పూండి, సీతంపేట, గూనాలపాడు రెవెన్యూ పరిధిలో 400 ఎకరాలను 40 నిమిషాల్లో సర్వే చేశారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

సోంపేట: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. పాత్ర కొండ పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు శనివారం భూమి పూజ చేశారు. జగ్గునాయుడు చెరువు, మహేంద్ర తనయ నది చెరువుకు మెట్లు, సామాజిక భవనం, బస్ షెల్టర్ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ బేసి ఖగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం తదితరులున్నారు.

నేడు వరుణయాగం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి పదో వార్డులో ఉన్న పురాతన కాశీవిశ్వేశ్వరాలయం వద్ద ఆదివారం మహా కుంభాభిషేకం, వరుణ యాగాన్ని చేపడుతున్నారు. ఈ విషయాన్ని నిర్వాహకులు శరవణ గీతారవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం ఐదున్నర గంటలకు ప్రత్యేక పూజలు అనంతరం వరుణ, మహాకుంభాభిషేకం నిర్వహిస్తామన్నారు.

కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులను నియంత్రించాలి

కాశీబుగ్గ: ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రవి కోరారు. కాశీబుగ్గ బీసీ వసతి గృహంలో విద్యార్థి సంఘ ముఖ్యనేతల సమావేశం శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యకు అధిక ప్రాధాన్యం

- మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి
- విద్యార్థులకు ఆణిముత్యాలు అవార్డుల ప్రదానం



ఇచ్ఛాపురం: ఏపీఎంఎస్‌లో జగనన్న ఆణిముత్యాలు అందుకున్న విద్యార్థులు

ఇచ్ఛాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో ప్రతిభకనబర్చిన వారిని ప్రోత్సహించేందుకే జగనన్న ఆణిముత్యాలు అవార్డులను ప్రదానం చేస్తున్నట్టు చెప్పారు. పురపాలకం సంఘం పరిధిలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల (ఎంహెచ్‌ఎస్), ఆదర్శపాఠశాల (ఏపీఎంఎస్) పురుషోత్తపురం, రత్తకన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సర్కార్ బడులకు మహర్దశ పట్టిందన్నారు. 2022–23 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు ప్రశంసా పత్రాలను చైర్‌పర్సన్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వై.లత, శివప్రసాద్, పావని, వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కవిటి: కవిటి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శిలగాం జెడ్పీ ఉన్నత పాఠశాల్లో ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కవిటిలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, శిలగాంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, కడియాల ప్రకాష్ తదితరులు విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు.

నందిగాం: కాపుతెంబూరు ఉన్నత పాఠశాలలో టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన వగాది నీరజ, మానస, గణేష్‌లకు సత్కరించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామారావు ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రంలో విద్యాకమిటీ చైర్మన్ అప్పారావునాయుడు ప్రభుత్వం అందించిన నగదు పారితోషకంతో పాటు షీల్డును విద్యార్థులకు అందజేశారు.

సోంపేట: విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. పాత్రకొండ ఉన్నత పాఠశాలలో ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసి సత్కరించారు. సర్పంచ్ ఖగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, నాయకులు శాంతయ్య, శ్యామ్‌బాబు పాల్గొన్నారు. అలాగే బేసిరామచంద్రాపురం ఉన్నత పాఠశాలలో కూడా ఆణిముత్యాలు కార్యక్రమాన్ని సర్పంచ్ బుద్దాన రోహిణి నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు, నాయకుడు బుద్దాన శ్రీకృష్ణ, విద్యాకమిటీ చైర్మన్ జన్ని నారాయణరావు పాల్గొన్నారు.

టెక్కలి: విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు అన్నారు. లింగాలవలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ఎం.తరుణ్, బి.దివాకర్, ఆర్.లలిత తదితర విద్యార్థులను సన్మానించి ప్రోత్సాహకాలను అందజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి.చిన్నారావు, పాఠశాల కమిటీ చైర్మన్ జి.ప్రభాకర్, ఉప సర్పంచ్ ఎస్.ఉమాపతి, నాయకులు ఎస్.మధు, బి.లోకనాథం పాల్గొన్నారు.



టెక్కలి: విద్యార్థులను సత్కరిస్తున్న రాఘవరావు, ఉపాధ్యాయులు



కవిటి: శిలగాంలో అవార్డులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు



కవిటిలో అవార్డుల్ని అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మణరావు తదితరులు



నందిగాం: విద్యార్థులకు పారితోషకం అందజేస్తున్న దృశ్యం



సోంపేట: విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్



సోంపేట: బేసిరామచంద్రాపురంలో బహుమతులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

బాధ్యతగా పనిచేయాలి



నియామక పత్రాలను అందజేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: కొత్తగా విధుల్లోకి చేరనున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలి, సంతబొమ్మాళి మండలాల్లో ఇటీవల కొత్తగా ఎంపికైన పలువురు అంగన్‌వాడీ సిబ్బందికి శనివారం టెక్కలి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందజేసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా కొనసాగించాలన్నారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో శోభారాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఇంటర్ విజేతలకు గ్రామస్తుల సత్కారం

పలాస: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన నీలావతి గ్రామానికి చెందిన విద్యార్థులు పుచ్చ హరి, తామడ వేణు, తెప్పల ప్రత్యూషలను మన గ్రామ అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షుడు గోరకల లోకేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ కులనాయుడు సోర్ర వీరాస్వామి, కుల పెద్ద పుచ్చ తాతయ్య, సర్పంచ్ సోర్ర పద్మావతి, తిరుపతిరావు, యువజన సంఘం కార్యవర్గ సభ్యులు సోర్ర దుర్యోధన, తెప్పల కేశవరావు, పుచ్చ ఢిల్లీరావు, పాతిని శ్యామ్, పుచ్చ బాబూరావు, ఉద్దాన ప్రాంత విద్యాభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి బొడ్డు చిన్నారావు, కుత్తుం సుధాకర్ పాల్గొన్నారు.

తోటూరులో అక్షరాభ్యాసం

ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి సుహాశ్ చంద్ ఆధ్వర్యంలో సరస్వతీదేవి విగ్రహం ఎదురుగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించారు.

జగనన్న సురక్షపై అవగాహన

నందిగాం: ప్రజలకు కావల్సిన ధ్రువపత్రాలు నిర్ణీత కాలంలో అందించేందుకు వీలుగా ఈ నెల 23 నుంచి వచ్చే నెల 23వ తేదీ వరకు జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించేలా చూడాలని తహసీల్దారు వై.ఎ.పద్మావతి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో శివప్రసాద్ ఆధ్వర్యంలో సచివాలయాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామస్తులకు కావల్సిన వివిధ రకాల ధ్రువపత్రాలను ప్రభుత్వం జగనన్న సురక్ష పథకం ద్వారా అందించనున్నట్టు పేర్కొన్నారు. సమావేశంలో డీటీ భాగ్యలక్ష్మి, ఈఓపీఆర్డీ రాజారావు పాల్గొన్నారు.

బాలల భవిత అందరి బాధ్యత



చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: బాలల భవితకు అందరూ బాధ్యత తీసుకోవాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. కొత్త శాసనాం అంగన్‌వాడీ కేంద్రంలో 'జన భగీదారీ' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారుల విద్యా వికాసానికి అంగన్‌వాడీలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సాడి కాంచన, సీడీపీవో పి.నాగరాణి, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పశుబీమాపై అవగాహన

కోటబొమ్మాళి: స్థానిక రెడ్డికవీధిలో పాడి రైతులకు వైఎస్సార్ పశుబీమాపై వెటర్నరీ ఏడీ మంద లోకనాథం శనివారం అవగాహన కల్పించారు. బీమాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెటర్నరీ సిబ్బంది టెక్కలి శాంతారావు, వెలమల భానోజీరావు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఐ ఔదార్యం

ఇచ్ఛాపురం రూరల్: తిప్పనపుట్టుగ గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రుడు తిప్పన శంకరరెడ్డి శనివారం విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను సమకూర్చారు. ఏటా వేసవి సెలవుల తరువాత పాఠశాలలు పునః ప్రారంభం నాటికి ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు పుస్తకాలను అందిస్తుంటారు. పుస్తకాల పంపిణీ ప్రక్రియ జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ చేతుల మీదుగా శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాము చదువుకున్న బడుల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్, ప్రధానోపాధ్యాయుడు ఆశి పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న గిరిబాబు

కాశీబుగ్గ: రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపు సభ్యులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాసరావు, బమ్మిడి సంతోష్‌కుమార్, సిటి మిషన్ మేనేజర్ పిన్నింటి మోహనరెడ్డి, సీవో స్వప్నకుమారి, డీఈవో బోర విజయకుమారరెడ్డి పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు జీవనోపాధుల కల్పన

ఇచ్ఛాపురం రూరల్: మహిళా సంఘంలోని సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు, వారి జీవనోపాధులు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెలుగు ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. హరిపురంలో శనివారం నిర్వహించిన గ్రామ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సభ్యురాలు చిరు ధాన్యాలు, పెరటి తోటల పెంపకం, మునగ, బొప్పాయి సాగు, నర్సరీలు, చేయూత మహిళా మార్టులు ఏర్పాటు చేసేందుకు వాటాధనం రూ.210 చెల్లింపు, రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వీవోఏ సుందరి, సీసీ మోహనరావు పాల్గొన్నారు.

రేపటి నుంచి కౌలు రైతుల గుర్తింపు సభలు

కవిటి: కౌలురైతుల గుర్తింపు గ్రామసభలను ఈ నెల 19 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు మండల వ్యవసాయాధికారిణి డి.రూప తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోజూ రెండు చోట్ల ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామసభలు జరుగుతాయన్నారు. 19న కవిటి–1, 2 సచివాలయాల్లో, 20న కవిటి–3, జగతి, 21న బెజ్జిపుట్టుగ, బొరివంక, 22న శిలగాం, వరక, 23న బల్లిపుట్టుగ, కుసుంపురం, 24న మాణిక్యపురం, నెలవంక, 26న కపాసుకుద్ది, వింధ్యగిరి, 27న చండిపుట్టుగ, కరాపాడు, 28న బెలగాం ఆర్బీకేల పరిధిలో గ్రామ సభలు జరుగుతాయన్నారు.

19న బాలిగాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

మందస: బాలిగాం గ్రామంలో ఈ నెల 19వ తేదీన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ తలగాన చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ కొర్నాని ఆదినారాయణ శనివారం తెలిపారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం



విత్తనాల్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

- ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శిలగాం గ్రామ ఆర్బీకేలో ఖరీఫ్ సాగుకు అవసరమయ్యే వరి విత్తనాల పంపిణీని శనివారం ప్రారంభించారు. మండలానికి ప్రస్తుతానికి 422.5 క్వింటాళ్ల వరి విత్తనాల్ని ఆయా ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయాధికారిణి డి.రూప తెలిపారు. వీటిలో ఆర్జీఎల్ 2537, ఎంటీయూ 1061, ఎంటీయూ 1064, బీపీటీ 5204, ఎంటీయూ7029 రకాల విత్తనాలు ఉన్నాయన్నారు. ఆర్బీకేల్లోని వ్యవసాయ సహాయకులు ఇప్పటికే అవసరమైన విత్తనాల జాబితాలను రైతుల నుంచి సేకరించి ఆ మేరకు జిల్లా విత్తనాభివృద్ధి సంస్థ నుంచి తీసుకొచ్చారన్నారు. సకాలంలో రైతులకు విత్తనాలు అందించగలగడం ఎంతో శుభపరిణామమని ఎమ్మెల్సీ రామారావు, మండల కన్వీనర్ కడియాల ప్రకాష్‌లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణారావు, కడియాల బాబూరావు, కొర్రాయి గోపాల్, రైతులు బావన నారాయణమూర్తి ఉన్నారు.

జీడికి మద్దతుధర ప్రకటించాలని వినతి



తహసీల్దార్ శేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

కవిటి: ఉద్దానం రైతుల ప్రధాన పంటైన జీడిపిక్కలకు మద్దతు ధర ప్రకటించాలని రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధులు కోరారు. 80 కిలోల బస్తాకు కనీస మద్దతు ధర రూ.16 వేలుగా ప్రకటించి తక్షణమే కొనుగోళ్లు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మండల కొబ్బరి రైతు ఉత్పత్తిదారుల బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ అధ్యక్షుడు బల్లెడ జయప్రకాష్ అధ్యక్షతన సంస్థ సభ్యులు కవిటి తహసీల్దార్ పి.శేఖర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల పలాస జీడివర్తకులు 80 కిలోల జీడిపిక్కల బస్తాను రూ. ఎనిమిది వేలుకు కొనుగోలు చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఓ పక్క జీడిపప్పుధర బహిరంగ మార్కెట్లో ఎన్నడూ లేని విధంగా కిలో రూ.600 నుంచి రూ. 1100 వరకు వివిధ గ్రేడ్లలో విక్రయాలు చేస్తున్న వర్తకులు రైతుల జీవితాలతో ఆటలాడుకునేవిధంగా ప్రకటనలు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం కల్పించుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు బెందాళం జగదీష్, దున్న రంగారావు, చుక్క జగన్నాయకులు ఉన్నారు.

ఉద్యోగుల రక్తదానం



శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న తహసీల్దార్ అప్పలస్వామి



కాశీబుగ్గ: శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో సీతారాంమూర్తి, డాక్టర్లు అనురాధ, మేఘన

వజ్రపుకొత్తూరు రూరల్: అత్యవసర పరిస్థితిలో ఉన్న బాధితులకు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని తహసీల్దార్ బి.అప్పలస్వామి అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు, యువకులు శనివారం రక్తదానం చేశారు. రక్తదానంపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఈఓపీఆర్డీ తిరుమలరావు ఉన్నారు.

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పలాస ఆర్డీవో సీతారామమూర్తి, జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ అనురాధ శిబిరాన్ని ప్రారంభించారు. 87 మంది యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మేఘన, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, వజ్రపుకొత్తూరు, మందస తహసీల్దార్లు అప్పలస్వామి, పాపారావు, వజ్రపుకొత్తూరు, మందస, ఎంపీడీవోలు ఈశ్వరమ్మ, తిరుమలరావు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్టు మేనేజర్ ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్ శ్రీకాంత్, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో మంత్రి అప్పలరాజు



మంత్రి అప్పలరాజుకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

కాశీబుగ్గ: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ఒకటో వార్డు పరిధి మొగిలిపాడులో శనివారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ దున్న నిర్మల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమాన్ని వివరించారు. చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, వార్డు ఇన్‌చార్జి దున్న సత్యం, పీసీఎంఏ అధ్యక్షుడు మల్లా సురేష్, నాయకులు బోర చంద్రకళారెడ్డి, సనపల సింహాచలం, బమ్మిడి సంతోష్, అంబటి ఆనందరావు, డబ్బీరు భవానీశంకర్ ఉన్నారు.

సీఎం జగన్ రుణం తీర్చుకుంటాం

- ఉద్యోగాల కల్పన, ప్రయోజనాల విషయంలో సంతృప్తికరంగా ఉన్నాం
- దువ్వాడ వాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉద్యోగుల ఆనందం



మాట్లాడుతున్న దువ్వాడ వాణి

టెక్కలి: గ్రామ సచివాలయ వ్యవస్థతో లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు. ఎన్నో దశాబ్దాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో ఉన్న వారికి రెగ్యులర్ చేశారు. ప్రైవేట్, ఔట్‌సోర్సింగ్‌లో ఉన్న వారికి ఆప్కాస్‌లోకి చేర్చారు. దశాబ్దాలు కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశారు. ఉద్యోగస్తుల సమస్యలను దశల వారీగా నెరవేరుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకుంటామని గ్రామ సచివాలయ, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు ముక్త కంఠంతో వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిరుద్యోగులు, ఉద్యోగులకు కలిగిన ప్రయోజనాలపై వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి ఆధ్వర్యంలో టెక్కలిలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఉద్యోగాల విప్లవాన్ని తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగనేనన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా కేవలం రెండేళ్ల కాలంలో లక్షలాది మంది ఉద్యోగులను రెగ్యులర్ చేసి చరిత్ర సృష్టించారని వెల్లడించారు. అలాగే ఇటీవల కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు వరాల జల్లు కురిపించారని గుర్తు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, ఉద్యోగస్తుల ప్రయోజనాలపై చేసిన హామీలను శతశాతం నెరవేర్చారన్నారు. ఇటువంటి నాయకత్వాన్ని మరోసారి బలపరచాలని కోరారు. కార్యక్రమంలో టెక్కలి ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు పి.వసంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు బి.మురళీ, కె.గోవింద్, ఎంపీటీసీ సభ్యురాలు ఎస్.ఉషారాణి, నాయకులు జి.వి.రెడ్డి మాస్టారు, హెచ్.రామకృష్ణ, బి.నాగేశ్వరరావు, ఎన్.భీమారావు, కె.ధర్మారావు, వై.మన్మథరావు, జె.జయరాం, జి.జోగారావు, బి.రామకృష్ణ, పి.సత్యం, టి.ఫాల్గుణరావు, పి.అప్పలనాయుడు, జి.మోహన్‌రెడ్డి, కె.కామేష్, జి.అప్పలరెడ్డి, ఆర్.మురళీ, తహసీల్దార్లు కె.ప్రవల్లికప్రియ, జె.ఈశ్వరమ్మ, ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగం వస్తుందనుకోలేదు..



ప్రస్తుతం ఉన్న పోటీతత్వంలో ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని ఊహించలేదు. నా లాంటి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం. ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా కేవలం రెండేళ్లలో రెగ్యులర్ చేసి భద్రత కల్పించారు. సీఎం జగన్ పాలనలోనే ఉద్యోగాల విప్లవం వచ్చింది.

– ఎ.సోమేశ్వరరావు, డిజిటల్ అసిస్టెంట్, దిమిడిజోల, నందిగాం మండలం

సంక్షేమం కోసం ఆలోచన చేస్తున్నారు



ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారనే విషయానికి ఇటీవల వారికి కురిపించిన వరాలే ఉదాహరణ. ఎన్నో దశాబ్దాలుగా కాంట్రాక్ట్ వ్యవస్థలో మగ్గిపోతున్న వారికి రెగ్యులర్ చేయడం ఎంతో గొప్ప విషయం. మధ్యంతర భృతి, పీఆర్‌సీ విషయంలో ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారు.

– జె.ఈశ్వరమ్మ, తహసీల్దారు, కోటబొమ్మాళి

ఇచ్చిన మాట నెరవేరుస్తున్నారు



ఉద్యోగులు ఆనందంగా ఉంటేనే వ్యవస్థలన్నీ బాగుంటాయనే ఆలోచనతో వారి సంక్షేమానికి ఇచ్చిన మాటను సీఎం వైఎస్ జగన్ నెరవేరుస్తున్నారు. ఒక వైపు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేయడంతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి మెరుగైన విధానాలు అమలు చేస్తున్నారు.

– కె.ప్రవల్లికప్రియ, తహసీల్దారు, టెక్కలి